మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## స్వామి వారి బ్రహ్మోత్సవాలకు రండి



కవితకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న నేతలు

**కొమురవెల్లి, డిసెంబరు 27, ప్రభాతవార్త:** భారత జాగృతి అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు ఏర్పుల మహేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. శ్రీమల్లికార్జున స్వామి వారి శాలువతో ఘనంగా సత్కారించి చిత్రపటం, ప్రసాదం అందించారు. త్వరలో జరిగే స్వామివారి బ్రహ్మోత్స వాలకు హాజరై పట్నం వేసి మొక్కులు చెల్లించుకోవాలని కోరారు. ఆయన వెంట గ్రేటర్ హైదారాబాద్ జాగృతి అధ్యక్షులు అనంతుల ప్రశాంత్, ముక్కు విరాట్‌బాబు ఉన్నారు.

## బట్టలు ఆరవేస్తూ విద్యుదాఘాతానికి గురై మహిళ మృతి

**కొల్చారం, డిసెంబర్ 27 ప్రభాతవార్త:**

విద్యుత్ స్తంభం నుండి వేలాడుతున్న తీగపై బట్టలు ఆరేయబోయి మహిళ మృతి చెందిన సంఘటన కొల్చారం మండల పరిధిలోని సంగాయిపేట గిరిజన తండాలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. తండా వాసులు తెలిపిన వివరాల ప్రకారం సంగాయిపేట గిరిజన తండాకు చెందిన గుగులోత్ బూళి(28) వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తుంది. ఉదయం వ్యవసాయ కూలీ పనికి వెళ్లే హడావిడిలో ఇంటి ముందు బట్టలు ఉతికి ఆరవేసే క్రమంలో విద్యుత్ స్తంభం నుండి ఇంటికి సరఫరా అవుతున్న సర్వీస్ వైరుపై పచ్చి బట్టలు ఆరవేసింది. అప్పటికే సర్వీస్ వైరు అక్కడక్కడ దెబ్బతిని ఉండడంతో విద్యుత్ సరఫరా కావడంతో బూళి విద్యుత్ ఘాతానికి గురై స్పృహ తప్పి పడిపోయింది. ఇది గమనించిన భర్త చుట్టుపక్కల వారితో కలిసి చికిత్స నిమిత్తం బూళిని 108 అంబులెన్స్‌లో మెదక్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించింది.



మాజీ మంత్రి హరీష్ రావుతో మాట్లాడుతున్న మాణిక్‌యాదవ్

## ప్రజా సమస్యలపై పోరాడు..

**మాజీ మంత్రి హరీష్ రావు**

**అమీన్‌పూర్, డిసెంబరు 27 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలపై పోరాడుతూ.. పరిష్కరిస్తూ.. ప్రజలతో మమేకమై ప్రజల మన్ననలను పొందాలని బీఆర్ఎస్ యువ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్‌కు మాజీ మంత్రి హరీష్ రావు సూచించారు. శుక్రవారం మాజీ మంత్రి హరీష్ రావును వారి నివాసంలో మాణిక్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు అంశాలపై చర్చించి అమీన్‌పూర్ మున్సిపాలిటీలో పర్యటించాల్సిందిగా కోరారు. దీనికి గాను హరీష్ రావు సానుకూలంగా స్పందించారని మాణిక్ యాదవ్ తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ.. పార్టీ కష్ట కాలంలో అండగా నిలుస్తున్న నాయకులకు, కార్యకర్తలకు పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని, రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉన్న నాయకుడిగా ఎదుగుతావని మాణిక్ యాదవ్‌కు మాజీ మంత్రి హరీష్ రావు తెలిపినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో మాణిక్ యాదవ్ టీమ్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## అంకితభావంతో ప్రజలకు సేవలు అందించాలి

**హుస్నాబాద్ ఎసిపి సతీష్**

**కోహెడ, డిసెంబరు 27, ప్రభాతవార్త:** అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందించాలని హుస్నాబాద్ ఏసీపీ సతీష్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం కోహెడ పోలీసు స్టేషన్‌ను ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించి పరిసరా ప్రాంతాలను, వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు అధికారలు సిబ్బంది ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలన్నారు. గ్రామాలను విపిఓలు తరచుగా సందర్శించాలన్నారు. ప్రజల రక్షణకు ఎల్లావేళలా అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. సాధ్యమైనంత తర్వాగా కేసలు డిస్పోజల్ చేయాలన్నారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇసుక, పిడిఎస్ రైస్, గంజాయి ఇతర మత్తు పదార్థాల రవాణను, నిల్వను అరికట్టడానికి పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ అభిలాష్, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కోహెడ పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను తనిఖీ చేస్తున్న హుస్నాబాద్ ఏసీపీ సతీష్

## విద్యారంగ సమస్యలపై నిరంతర పోరాటం

**ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి రాంబాబు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

గత ప్రభుత్వం రాష్ట్రంలో విద్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అలాగే కొనసాగించి విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్థిక సామాజిక అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం నేడు పాలకుల స్వార్థపూరిత ఆలోచనల వల్ల ఆర్థిక సంక్షోభంతో సతమతమవుతుందన్నారు. పేద, బడుగు, బలహీనవర్గాలకు చెందిన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమహాస్టళ్ల సమస్యల కుంపటిల మారాయన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా.. ఎబివిపి నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. సిద్దిపేటలో నిర్వహించిన రాష్ట్ర మహాసభలో మూడు తీర్మానాలు చేసి అమోదించడం జరిగిందన్నారు. మహాసభలలో అమోదించిన విద్యారంగ సమస్యలను తీర్మానాలను ప్రభుత్వానికి పంపిస్తామన్నారు.





మాట్లాడుతున్న రాంబాబు

ఇతర రాష్ట్రాలలో విద్యకు 14 శాతం నిధులు కేటాయిస్తే రాష్ట్రంలో 7శాతం నిధులు కేటాయించడం సరికాదన్నారు. గురుకులాల్లో విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో చనిపోతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. విద్యరంగ సమస్యలపై ఎబివిపి నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. సమావేశంలో నాయకులు వివేక్ వర్ధన్, ఆదిత్య, పరశరాములు, ఫణిందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియూ రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి

### గ్రామ పంచాయతీ కార్మికుల

## పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలి

**సిఐటియు రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలని సిఐటియూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట శుక్రవారం సిద్దిపేట రూరల్, నారాయణరావుపేట మండలాల కార్మికులు రెండు రోజుల పాటు టోకెన్ సమ్మె చేపట్టారు. ఈసందర్భంగా ఆయన కార్మికులకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్మికులకు వేతనాలు చెల్లించకుంటే ఎలా కుటుంబాలను పోషించుకుంటారని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించడంతో పాటు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. కార్మికులను క్రబద్ధీకరణ చేయాలన్నారు. ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించి గ్రీన్ చేనెల్ ద్వారా ఇవ్వాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు సిఐటియూ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సిఐటియూ నాయకులు చొప్పరి రవికుమార్, యూనియన్ నాయకులు తునికి మహేష్, బాకీ యాదగిరి, రాజనర్సు, శ్రీకాంత్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## భూమిలేని కూలీలకు రూ. 12వేలు ఇవ్వాలి

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 27 (ప్రభాతవార్త):**

భూమిలేని ఉపాధి హామీ, రైతు కూలీలకు ఏడాదికి 12వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసే పథకాన్ని ప్రవేశపెట్టే విధివిధానాలను రూపొందించి అమలు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి రైతు కూలీల సమక్షంలో శుక్రవారం గజ్వేల్ నుండి బహిరంగ లేఖ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల హామీలో భాగంగా ప్రకటించిన వరంగల్ రైతు డిక్లరేషన్‌లో భూమిలేని ఉపాధి హామీ, రైతు కూలీలకు ఏడాదికి రూ. 12వేల ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాపాలన, కూలీల ఆర్థిక సహాయానికి దరఖాస్తులను స్వీకరించారన్నారు. ఇటీవల డిప్యూటీ సిఎం, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి కూలీల ఆర్థిక సహాయ పథకాన్ని డిసెంబరు 28 నుండి అమలు చేస్తామని వేర్వేరుగా ప్రకటించారని అన్నారు. ఈ పథకం అమలుకు నేటికి మార్గదర్శకాలను విడుదల చేయలేదని, పత్రికలలో వస్తున్న వివిధ కథనాల ప్రకారం భూమిలేని వారికి, ఉపాధిహామీలో వంద రోజులు పూర్తి చేసిన కూలీలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తున్నదని ప్రచారం జరుగుతుందని, కానీ గత పదేళ్ళుగా బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం నిధులను తగ్గించడం, ఆన్‌లైన్ హాజరు, ఎన్ఎంఎంఎస్, ఆధార్ బేస్డ్ పేమెంట్ పేరుతో ఉపాధి పథకాన్ని ఎత్తివేయడానికి చేస్తున్న

**డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి**





మాట్లాడుతున్న దాసరి ఏగొండస్వామి

కుట్రలో భాగంగా కూలీలకు సక్రమంగా పనులు కల్పించడంలేదన్నారు. చేసిన పనికి సకాలంలో వేతనాలు అందడంలేదని, కనీస వేతనం చెల్లించకపోవడంతో ఉపాధిహామీ కూలీలు ఉపాధి హామీ పనిపట్ల విముఖత చూపించాల్సిన పరిస్థితికి నెట్టబడ్డారన్నారు. వందరోజుల పని లక్షలాది కుటుంబాలకు అందలేదని, కేంద్ర ప్రభుత్వ ఎంజీఎన్ ఆర్ఈజీఎస్ వెబ్‌సైట్ ప్రకారమే 2023-24 ఆర్థిక సంవత్సరంలో కేవలం లక్షా 34వేల 963 కుటుంబాలకు, 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేవలం 30,380 కుటుంబాలకు మాత్రమే వంద రోజుల పని దినాలు కల్పించారని, కనుక వంద రోజుల ప్రాతిపదికన ఆర్థిక సహాయం అందజేస్తే లక్షలాది మంది కూలీలు నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, రైతు కూలీలు నర్సమ్మ, సత్తవ్వ, బాగయ్య, మల్లయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### మూగ కళాకారుడు ఆగమప్ప

## పెన్సిల్ ఆర్ట్‌తో మాజీ ప్రధానికి చిత్రకారుడి నివాళి

**సిర్గాపూర్, డిసెంబరు 27, ప్రభాతవార్త:**

భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతిచెందడంతో మూగ కళాకారుడు ఆగమప్ప పెన్సిల్-ఆర్ట్‌తో మన్మోహన్‌సింగ్ చిత్రపటాన్ని గీసి, నివాళులు అర్పించి, మన్మోహన్‌సింగ్‌పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నాడు.



# మృదుస్వభావి మన్మోహన్‌సింగ్

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 27 ప్రభాతవార్త:**

మాజీ భారత ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరని లోటు అని మెదక్ మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్‌గా, ఫైనాన్స్ సెక్రటరీగా, ఆర్‌బీఐ గవర్నర్‌గా, ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్‌గా, ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా దేశానికి సేవ చేశారని అన్నారు. మృధుస్వభావి, హుందాగా ఎల్లప్పుడూ గౌరవప్రదంగా ఉండే మహోన్నత వ్యక్తిత్వం ఆయనదని అన్నారు. 1991, 1992లలో ఆర్థిక సంస్కరణలు చేసి భారత ఆర్థిక వ్యవస్థను సరైన గాడిలోకి నడిపించిన వ్యక్తి అని సంబోధించారు. గ్రామీణ ఉపాధి హామీ హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, విద్యహక్కు చట్టం, ఆహార భద్రత, భూసేకరణకు సంబంధించిన విప్లవాత్మక చట్టాలను చేసిన ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ అని ఆయన అన్నారు. అనంతరం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మోల్సాబ్, కౌన్సిలర్‌లు లక్ష్మీనారాయణ, రాగి అశోక్, దాయర రవి, పరుశురాం గౌడ్, సలీం, భూపతి యాదవ్, బానీ, సాదిక్, మహేశ్, ఉమర్, భరత్ గౌడ్, దేవులా, గూడూరి క్రిష్ణ, అమీర్, గూడూరి శంకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

**అన్నారంలో...**

**గుమ్మడిదల, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్నారం గ్రామంలో శుక్రవారం భారతదేశానికి ప్రధానిగా, ఆర్థికమంత్రిగా, రాజ్యసభసభ్యుడిగా, వాణిజ్య మంత్రిత్వ శాఖ సలహాదారుగా, ఆర్థిక శాఖ ప్రధాన సలహాదారుగా, ఆర్థికమంత్రిత్వ శాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం చైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్‌గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్‌గా అత్యున్నత బాధ్యతలు నిర్వహించిన మాజీ ప్రధానిగా మన్మోహన్ సింగ్ అకాల మరణంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందని కన్నీటి పర్యాంతమయ్యారు. ఆయన దేశం కోసం చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మద్ది వీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్ది ప్రతాప్ రెడ్డి, జయశంకర్ గౌడ్, బ్యాగరి బాలకిషన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వీరేష్, మాజీ వార్డు సభ్యులు సాయి, వెంకటేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు భిక్షపతి, ప్రశాంత్ వర్మ, డప్పు సత్యనారాయణ, యాదగిరి, శ్రీనివాస్, వినోద్, శ్రీనివాస్ గౌడ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

**అమీన్‌పూర్‌లో...**

**అమీన్ పూర్, డిసెంబరు 27 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శివాలయం చౌరస్తాలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా అమీన్‌పూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ మన్మోహన్‌సింగ్ పార్లమెంటులో బిల్లుపెట్టి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావటానికి ఎంతో దోహదం చేశారని అన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ రమేష్ యాదవ్ మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ దేశానికి మంచి ఆర్థికవేత్తగా దిశానిర్దేశం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గొల్ల మల్లేష్, లక్ష్మీకాంత రావు, ఈశ్వర్ రెడ్డి, నర్రెగూడెం సతీష్, బంధంకొమ్ము శ్రీను, సాయి కాలని మల్లేష్, శ్రీను, భిక్షపతి, మల్లేష్, కృష్ణా యాదవ్, ఇక్రిశాట్ కాలనీ సలీం, మహేష్, మధురా నగర్ శ్రీను, వెంకటేశ్వర రావు, బిల్లి శ్రీనివాస్ యాదవ్, రాఘవేంద్ర కాలనీ రమేష్, నవ్య సైదిరెడ్డి, కేఎస్‌జీ యువసేన సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**గుమ్మడిదలలో...**

**గుమ్మడిదల, డిసెంబరు 27ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతితో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు పుట్ల నర్సింగరావు మాట్లాడుతూ దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యవర్గ సభ్యుడు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, మద్దుల పెంటారెడ్డి, కాంగ్రెస్ యువ నాయకుడు మూడు చింతల నరేందర్ రెడ్డి, తులసీదాస్, ఆకుల ఆంజనేయులు, జైపాల్ రెడ్డి, తుడుం శ్రీనివాస్, పడమటి మహిపాల్ రెడ్డి, కవ్వం రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, భిక్షపతి, కిరణ్ కుమార్ రెడ్డి, సందీప్, గ్రామ కార్యదర్శి ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేటలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



కొమురవెల్లిలో...

**సిద్దిపేటలో...**

**సిద్దిపేట అర్బన్/కొమురవెల్లి, డిసెంబరు 27, ప్రభాతవార్త :** మాజీ ప్రధాని స్వర్గీయ మన్మోహన్‌సింగ్ భౌతికంగా దూరం అయినా ఆయన తీసుకవచ్చిన సంస్కరణలు చట్టాల రూపంలో భారతదేశ అభివృద్ధిలో సజీవంగా ఉంటాయని పిసిసి కార్యదర్శి గంప మహేందర్‌రావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణలు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం స్వర్గీయ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మన్మోహన్‌సింగ్ నేతృత్వంలో ఆర్థిక మంత్రిగా గొప్ప ప్రణాళికలను రచించి అమలు చేసి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించారని తెలిపారు. ప్రధాన మంత్రిగా తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకలు ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

మన్మోహన్‌సింగ్ మృతి పట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కలీం, లక్ష్మీ, మంద పాండు, సతీష్, వాహబ్, అంజయ్య, అంజిరెడ్డి, సదాశివ రెడ్డి, జనార్ధన్, అజ్మత్, అక్బర్, శీను, వనజ, సంతోషి, స్రవంతి, కవిత, పద్మ, స్నేహ తదితరులు పాల్గొన్నారు.

**కొమురవెల్లిలో...**

స్వర్గీయ మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్ర పటానికి కొమురవెల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను వారు కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కాగిత శ్రీనాథ్‌రెడ్డి, సానాది భాస్కర్, రమేష్, లింగంపల్లి కనకరాజు, మల్లం బాలయ్య, జనగాం శ్రీకాంత్‌గౌడ్, కృష్ణ, సార్ల లింగం, ఎల్లయ్యయాదవ్, ఉప్పల వంశీకృష్ణ, మల్లికార్జున్, రమేష్, మాట్ల మురళి, రాజు పాల్గొన్నారు.

### దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయింది

**-టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు**

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 27 (ప్రభాతవార్త):** ప్రముఖ ఆర్థికవేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతి పట్ల టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. డాక్టర్ మన్మోహన్‌సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మన్మోహనసింగ్ ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. మన్మోహన్‌సింగ్ భౌతికంగా దూరమైనా ఆయన తీసుకువచ్చిన సంస్కరణలు చట్టాల రూపంలో భారతదేశ అభివృద్ధిలో సజీవంగా ఉంటారన్నారు. నాటి ప్రధాని పివి.నరసింహారావు నేతృత్వంలో ఆర్థిక మంత్రిగా ముందుచూపుతో గొప్ప ప్రణాళికలను రచించి అమలుచేసి దేశంలో ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించారని కొనియాడారు. 2004 నుండి 2014 వరకు భారత ప్రధానమంత్రిగా ప్రపంచ వేదికపై భారతదేశాన్ని ఒక మహోన్నత శక్తిగా నిలబెట్టారని, యుపిఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్ళ పాటు ప్రధానమంత్రిగా ఆయన దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. మన్మోహన్‌సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.



మెదక్‌లో మన్మోహన్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



అమీన్‌పూర్‌లో...



అన్నారంలో...



గుమ్మడిదలలో...

## అచ్చంపేటలో ముగిసిన పోచమ్మ జాతర



శ్రీపోచమ్మ జాతరలో అగ్నిగుండాలు తీస్తున్న ఒగ్గు కళాకారులు

**నర్సాపూర్, డిసెంబరు 27, ప్రభాతవార్త:**
నర్సాపూర్ మండలపరిధిలోని అచ్చంపేటగ్రామంలో గతనాలుగు రోజులుగా శీతలమాత ముత్యాలమ్మ పోచమ్మ జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మొదటిరోజున ఆలయపూజారి హరిప్రసాద్‌శర్మ వేదమంత్రోచ్చారణల మధ్యన ముత్యాలమ్మ, శీతలమాత, పోచమ్మ, పెద్దమ్మతల్లి అమ్మవార్లకు అభిషేకాలుచేసి ప్రత్యేకపూజలు నిర్వహించారు. గ్రామస్థులు ప్రతిసంవత్సరం పంటలన్ని ఇళ్లకు చేరి గ్రామస్థులంతా సుఖసంతోషాలతో ఉండగా ఈ పోచమ్మజాతరను ఒక పండగలా జరుపుకుంటారు. ఈమేరకు ఈసంవత్సరం కూడా గ్రామస్థులు ఈపోచమ్మ జాతర ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. కాగా జాతరలో గొర్రెపొట్టేళ్ల బండి ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో ఉత్సవ కమిటీసభ్యులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సిసిరోడ్ల నిర్మాణపనుల ప్రారంభం



సిసిరోడ్డు నిర్మాణపనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

**నర్సాపూర్, డిసెంబరు 27, ప్రభాతవార్త:**
నర్సాపూర్ మున్సిపాలిటీపరిధిలోని 4వ వార్డులో నూతనంగా సిసిరోడ్డు నిర్మాణపనులను శుక్రవారం నర్సాపూర్ మున్సిపల్‌చైర్మన్ గురుస్వామి దుర్గప్పగారి అశోక్‌గౌడ్ వార్డుకౌన్సిలర్ ఎరుకల యాదగిరితో కలిసి ప్రారంభించారు. ఈవార్డులో సిసిరోడ్డు నిర్మాణానికి 14లక్షల రూపాయలు మున్సిపల్ నిధుల నుండి వ్యయం చేస్తున్నామని మున్సిపల్‌చైర్మన్ గురుస్వామి అశోక్‌గౌడ్ తెలిపారు. ఈమేరకు ఈసిసిరోడ్ల పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. అంతేగాక ఈ సిసిరోడ్ల పనులను నాణ్యతగా చేయాలని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ సూచించారు. ఈకార్యక్రమంలో వార్డు అధికారి, మున్సిపల్ సిబ్బంది, వార్డుప్రజలు పాల్గొన్నారు.

## సిద్ధివినాయక ఆలయంలో ఎంపి పూజలు



హోమాలు నిర్వహిస్తున్న ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ కుటుంబసభ్యులు

**న్యాల్‌కల్, డిసెంబరు 27, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని రేజింతల్ గ్రామశివారులోని స్వయంభూ సిద్ధివినాయక ఆలయంలో ఏర్పాటుచేసిన హోమాల్లో ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికిచేరుకున్న ఎంపి శెట్కార్ కుటుంబసభ్యులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు కొత్తపల్లి భాస్కర్ రెడ్డి, జహీరాబాద్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గుండంగారి తిరుపతిరెడ్డి, న్యాల్‌కల్ సొసైటీ చైర్మన్ మడపతి సిద్ధిలింగయ్యస్వామి, నాయకులు బలరాంరెడ్డి, ముంగి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో ఉండి, సేవలు అందించాలి



చౌటకూరులో ఆయుర్వేద సిబ్బందితో అడిషనల్ డైరెక్టర్ వసంతరావు

**చౌటకూరు, డిసెంబరు 27, ప్రభాతవార్త:**
వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయూష్ విభాగం అడిషనల్ డైరెక్టర్ వసంతరావు అన్నారు. మండల కేంద్రమైన చౌటకూరులోని ఆర్వేజి ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్యులకు, వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయుర్వేద మందులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సబిత పాటిల్, ఫార్మసిస్టు నరసయ్య, సిబ్బంది అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిని సన్మానించిన ఎమ్మెల్యే



సిఏలో ఉత్తమర్యాంకు సాధించిన చిద్రి లిఖితను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:**
సిఏ తుదిసంవత్సరం ఫలితాల్లో ఆల్ ఇండియా లెవల్ 37వ ర్యాంకు సాధించిన విద్యార్థిని చిద్రి లిఖితను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు శుక్రవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ద ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్ ఆఫ్ ఇండియా సంస్థ విడుదల చేసిన సిఏ తుది ఫలితాల్లో 37వ ర్యాంకు సాధించిన పట్టణానికి చెందిన వ్యాపారవేత్త చిద్రి ఉమా, హనుమాన్‌గుప్తా దంపతుల కుమార్తె చిద్రి లిఖితను శుక్రవారం ఎమ్మెల్యే శాలువా కప్పి ఘనంగా సన్మానించి విద్యార్థిని తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నామా రవికిరణ్, తులసీదాస్, వ్యాపారస్థులు నీలా రాజేశ్వర్, చిద్రి లక్ష్మణ్, లిఖిత తండ్రి హనుమాన్ పాల్గొన్నారు.

# మాజీప్రధాని మన్మోహన్ సింగ్‌కి ఘననివాళులు



టేక్మాల్‌లో మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం



రామాయంపేటలో మన్మోహన్‌సింగ్‌కు ఘననివాళి



నారాయణఖేడ్‌లో స్వర్గీయ మన్మోహన్‌సింగ్‌కు నివాళులు



జహీరాబాద్‌లో హన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులు



కంకోల్‌లో మాజీ ప్రధానమంత్రికి నివాళులు



పాపన్నపేటలో మాజీ ప్రధానమంత్రికి నివాళులు



అల్లాదుర్గంలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులు



నర్సాపూర్‌లో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులు

**టేక్మాల్, డిసెంబరు 27, ప్రభాతవార్త:**
భారతదేశ మాజీప్రధాని, గొప్ప ఆర్థికవేత్త, సంఘసంస్కర్త డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరనిలోటు అని టేక్మాల్ మండలపార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, యువజనకాంగ్రెస్ అద్యక్షులు సంగమేశ్వర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయనమృతికి సంతాపంగా స్థానిక టేక్మాల్ బస్టాండ్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, కొవ్వొత్తులు వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈకార్యక్రమంలో మండలపార్టీ అద్యక్షులు నిమ్మ రమేష్, యువజనకాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్‌గౌడ్, జోగిపేట్ మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ సత్యనారాయణ, డైరెక్టర్ రాజేష్‌గౌడ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌రెడ్డి, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ మజర్, టేక్మాల్ పట్టణ అధ్యక్షులు భక్తుల కిషోర్, యువజనకాంగ్రెస్ మండల ప్రధానకార్యదర్శి సిద్ధు, ఉపాధ్యక్షులు ఖాజా, మండల సీనియర్ నాయకులు ఆకులపల్లి పాపయ్య, భూంరెడ్డి, రాంచెందర్, సక్రు, చల్ల అనిల్, సాయిబాబ, శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ నాయకులు గజేందర్‌గౌడ్, గొల్ల శ్రీనివాస్, విశ్వేశ్వర్, శ్రీనివాస్, నారి, చింటూ, నాయకులు సేవాలాల్, మహేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

**రామాయంపేటలో...**

**రామాయంపేట, డిసెంబరు 27, ప్రభాతవార్త:**
రామాయంపేట మండలకేంద్రంలో శుక్రవారం మాజీప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతికి కాంగ్రెస్‌పార్టీ నాయకులు సంతాపం తెలియజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**నారాయణఖేడ్‌లో...**

**నారాయణఖేడ్ టౌన్, డిసెంబరు 27, ప్రభాతవార్త:**
భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ మన్మోహన్‌సింగ్ మృతిచెందడంతో శుక్రవారం పట్టణంలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు వివేకానంద, నర్సింలు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**జహీరాబాద్‌లో...**

**జహీరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:**
మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ మరణం భారతదేశానికి తీరనిలోటని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్‌కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మచ్చెందర్, విజయ్‌కుమార్, వెంకటేశం, నామ రవికిరణ్, బండి మోహన్, యాకూబ్, నర్సింహాగౌడ్, హిరురాథోడ్, విజయ్, రాకేష్, ముర్తుజా, గణేష్, చంద్రయ్య, రాథోడ్ భీమ్‌రావ్‌నాయక్, అశోక్‌రెడ్డి, అలి, వెంకట్ పాల్గొన్నారు.

**కంకోల్‌లో...**

**మునిపల్లి, డిసెంబరు 27, ప్రభాతవార్త:**
భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతిచెందటంతో మండలంలోని కంకోల్ గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మన్మోహన్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం, రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్‌యాదవ్, కాంగ్రెస్ నాయ కులు ప్రభు, ఎండి ముఖీమ్, మోయిన్, రమేష్, సుధాకర్, అబ్దుల్ పాల్గొన్నారు.

**పాపన్నపేటలో...**

**పాపన్నపేట, డిసెంబరు 27, ప్రభాతవార్త:**
భారతదేశ ఆర్థికవ్యవస్థను చక్కదిద్దిన మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరనిలోటని కాంగ్రెస్ నాయకులు విచారం వ్యక్తంచేశారు. మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి ఘననివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ కిసాన్‌సెల్ జిల్లా అధ్య క్షులు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నిట్టలాక్షప్ప, డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్, మండల అధ్యక్షులు గోవింద్ నాయక్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు గౌస్, కాంగ్రెస్ నాయకులు భరత్‌గౌడ్, నాగరాజ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**అల్లాదుర్గంలో...**

**అల్లాదుర్గం, డిసెంబరు 27, ప్రభాతవార్త:**
భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతి భారతదేశానికి తీరనిలోటని కాంగ్రెస్‌నాయకులు విచారం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, ప్రధాన కార్యదర్శి బాలకిషన్, ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు బసనగారి బలరాం, నాయకులు మర్క రాములు, రాజాగౌడ్, భాస్కర్, కొర్మోని ప్రభు, సదా నందం, శ్రీనివాస్, అంజయ్య, బక్కయ్య, యాదయ్య, వెంకటేశం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**చౌట్కూర్‌లో...**

**చౌట్కూర్, డిసెంబరు 27, ప్రభాతవార్త:**
భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతి పట్ల కాంగ్రెస్ నాయకులు విచారం వ్యక్తంచేశారు. మండలకేంద్రమైన చౌటకూరులో శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షులు నత్తి దశరథ్ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు రామాగౌడ్, వర్కల రమేష్‌పంతులు, శ్రీనివాస్, సాకలి యాగమయ్య, రఘు తదితరులు పాల్గొన్నారు.

**పుల్‌కల్ మండలంలో....**
మండలకేంద్రమైన పుల్‌కల్‌లో శుక్రవారం మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి కాంగ్రెస్‌నాయకులు ఘననివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నర్సాపూర్‌లో...**

**నర్సాపూర్, డిసెంబరు 27, ప్రభాతవార్త:**
దేశ మాజీప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతిపట్ల నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ క్యాంపుకార్యాలయంలో నర్సాపూర్ కాంగ్రెస్‌నేతలు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి శ్రీనివాస్‌గుప్తా, మాజీ ఎంపీపీలు జ్యోతి సురేష్‌నాయక్, శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షులు మల్లేశం, మాజీ ఎంపీటీసీ గుర్రాల అశోక్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్‌కుమార్, నియోజకవర్గ అధ్యక్షులు చార్ల సందీప్, నర్సాపూర్ మండల ఓబిసిసెల్ అధ్యక్షులు రెడ్డిపల్లి అశోక్ గౌడ్, మండల మైనార్టీ అధ్యక్షులు అజ్మత్, నాయకులు రామాగౌడ్, దాడిగా నరేష్, బీమ్, సతీష్, ముక్తా భాయ్, సుధీర్ కుమార్‌గౌడ్, ఆంజనేయులు, అరుణ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేలాడుతున్న విద్యుత్ వైర్లు పట్టించుకోని అధికారులు



రోడ్డు పక్కన పొలంలో వేలాడుతున్న విద్యుత్ తీగలు

**ఝరాసంగం, డిసెంబరు 27, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన ఝరాసంగం నుంచి మండలపరిధిలోని కక్కరవాడకు వెళ్లే దారిలోగల వ్యవసాయపొలాల్లో విద్యుత్ తీగలు వేలాడుతున్నా విద్యుత్ శాఖ అధికారులకు పట్టకపోతుండటంతో అన్నదాత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వ్యవసాయపొలాల్లో పనులుచేసుకునే తాము ప్రమాదవశాత్తు వైర్లను తాకితే నిండుప్రాణాలు గాల్లో కలవడం తప్పదని, ఫలితంగా తమకుటుంబం రోడ్డుపాలు కాకతప్పదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. నిండు ప్రాణాలు హరీమనక ముందే విద్యుత్ అధికారులు స్పందించి వేలాడుతున్న వైర్లను సరిచేసి ప్రమాదంబారిన ప్రజలు పడకుండా తగుచర్యలు తీసుకోవాలి అని అన్నదాతలు ఆర్థిస్తున్నారు.

## ఉచిత కంటి వైద్యశిబిరం

**చిన్నశంకరంపేట, డిసెంబరు 27, ప్రభాతవార్త:**
చిన్నశంకరంపేటలోని జడ్పీ ఉన్నతపాఠశాలలో నేడు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సురేఖ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో నిర్వహించనున్నట్లు ఎస్టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి పోచయ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. తెల్లరేషన్‌కార్డు ఉన్నవారికి ఉచితంగా శస్త్రచికిత్స చేయిస్తా మని, వైద్యశిబిరం ఉదయం 9గంటల నుండి ప్రారంభం అవుతుందని అన్నారు. మండలప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రోడ్డు ప్రమాదాలలో తగ్గిన మరణాల సంఖ్య

**జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్**





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ సి.హెచ్.రూపేష్

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 27, ప్రభాతవార్త:**
ఈసంవత్సరం సంగారెడ్డిజిల్లాలో రోడ్డు ప్రమాదాలలో మరణాలసంఖ్య 11 శాతం తగ్గిందని జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ అన్నారు. శుక్రవారం సంగారెడ్డిలోనిజిల్లా ఎస్పీ కార్యాలయం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ వార్షిక నివేదికను వివరించారు. గత సంవత్సరం కంటే ఈసంవత్సరం పోలీసు పనితీరు మెరుగుపడిందని, కేసుల ఛేదనలో పురోగతి సాధించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఏడు హై పెర్ఫార్మెన్స్ పోలీస్‌స్టేషన్లను గుర్తించినట్లు ఆయన తెలిపారు. ప్రత్యేక యాంటీ నార్కోటిక్ సెల్‌ను ఏర్పాటుచేశామని. రెండు లోక్ అదాలత్‌లలో బాధితులకు 5కోట్ల 93లక్షలు రిఫండ్ ఇప్పించగలిగామని అన్నారు. కమిషన రేట్ తర్వాత సంగారెడ్డిజిల్లా రికవరీలో మొదటిస్థానం సాధించిందని అన్నారు. గంజాయి కేసుల్లో అమ్మేవారితో పాటు సరఫదాదారులను కూడా కేసులలో చేర్చామని అన్నారు. గంజాయి, సైబర్‌నేరాల అదుపుకు ప్రత్యేక చర్యలు చేపడతామని అన్నారు. బాధితులు పోగొట్టుకున్న 971 సెల్‌ఫోన్లు రికవరీచేసి వారికి అప్పగించామని అన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ సంజీవరావు, డీఎస్పీలు పాల్గొన్నారు.

## బిసి జాగృతిసేన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:**
బిసి జాగృతిసేన వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన బిసి జాగృతిసేన-2025 నూతన సంవత్సర క్యాలెండరును బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య శుక్రవారం బిసి భవన్‌లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో బిసి చైతన్యసదస్సులు నిర్వహించి, బిసిలను రాజకీయంగా అణచివేస్తూ బిసిల హక్కులను కాలరాస్తున్న అగ్రకుల రాజకీయ పార్టీల రాజకీయ కుట్రను, ప్రజలకు తెలియజేసి రాజకీయ చైతన్యం నింపాలని సూచించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో అన్ని జనరల్ స్థానాలలో బిసిలు బరిలో నిలిచేలా అభ్యర్థులను తయారుచేసి చట్టసభలలో బిసిలు అధిక సంఖ్యలో అడుగుపెట్టేలా నిరంతరం పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిసి నాయకులు అనంతయ్య, వెంకటేష్ యాదవ్, గొడుగు నరసింహులు, బాలయ్య, రాగ్యరమేష్, ఆశీష్‌గౌడ్, టింకు, పాల్గొన్నారు

## విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడటం సరికాదు

**-టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా**

**ముషీరాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**
ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా తెలంగాణ రాష్ట్ర మంత్రులు వ్యా ఖ్యానించటం సరికాదని టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షు లు పి.సాయిబాబా అన్నారు. శుక్రవారం టిడిపి హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో తెలంగాణ ప్రజలకు అన్యాయం జరుగుతోందని, దేవాలయ కమిటీ నిర్లక్ష్యం వహిస్తోందని మంత్రులు మాట్లాడటం బాధ్యతారహితమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ఇటీవల ఒక మంత్రి ఎన్టీఆర్ ఘాట్‌లో సచివాలయం కట్టాలని, ఎన్టీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలనే కుట్రలు పన్నటం దురదృష్టకరమని అన్నారు. రాజకీయ లబ్ధికోసం ఇరు రాష్ట్రాల మధ్య చిచ్చుపెట్టే విధంగా తిరుమల తిరుపతి విషయంలో, ఎన్టీఆర్ ఘాట్ విషయంలో మాట్లాడుతూ విభేదాలు రెచ్చకొట్టాలని ప్రయత్నిస్తే చరిత్ర క్షమించదని హెచ్చరించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఉందని, నిజంగా ఏదైనా సమస్య వస్తే ముఖ్యమంత్రులు ఇరువురూ మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని, మంత్రులు ఈవిధంగా మాట్లాడటం మంచిదికాదని హితవు పలికారు. ఈసమావేశంలో ప్రధానకార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి. బాలరాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జలమండలి ఉద్యోగ, కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలి

**సైఫాబాద్, డిసెంబరు 27 ప్రభాతవార్త:**
దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న జలమండలి ఉద్యోగుల సమస్యలను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారం కోసం కృషి చేయాలని ఐఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జలమండలి కంగర్ యూనియన్ అధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి రాష్ట్రప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆయనకు వినతిపత్రాన్ని అందించి, రాజిరెడ్డి మీడియాతో మాట్లాడారు. సంవత్సరాలు తరబడి జలమండలిలో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల క్రమబద్ధీకరణ, వేతనాలు పెంపు, ఉద్యోగులకు పదోన్నతులు తదితర విషయాలను నరేందర్ దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు. ఈసందర్భంగా వేం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ జలమండలి ఉద్యోగ, కార్మికుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారం కోసం కృషిచేస్తామని చెప్పారు. అనంతరం రాజిరెడ్డి ప్రతినిధిబృందం నరేందర్‌రెడ్డిని సత్కరించి, మొక్కను బహూకరించారు. ఈకార్యక్రమంలో ఐఎన్‌టియుసి నేతలు బొంతు రామ్మోహన్, చక్రధర్‌రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన కార్పొరేటర్

**అల్వాల్, డిసెంబరు 27, ప్రభాతవార్త:**
ప్రజావసరాల మేరకు అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని భరత్‌నగర్‌లో 68లక్షలు వ్యయంతో ఏర్పాటుచేస్తున్న సిసిరోడ్డు నిర్మాణ పనులను అధికార యంత్రాంగంతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. రోడ్డు ఆక్రమణలు తొలగింపు, అదనపు మంచినీటి పైపులైన్లు ఏర్పాటు, బోర్‌వెల్స్ తదితర సమస్యలకు సంబంధించి ఉన్నతాధికారులుతో కార్పొరేటర్ చర్చించారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి సహాయసహకారాలతో స్థానికంగా దశాబ్దాల కాలంగా ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ మహేష్, ఎఇ రవళి కాంగ్రెస్‌నేతలు సురేందర్‌రెడ్డి, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి మహాపడిపూజ

**రామాయంపేట, డిసెంబరు 27, ప్రభాతవార్త:**
రామాయంపేట పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో 18వ మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గురుస్వామి గౌరిగారి మల్లారెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ గురుస్వామి, స్థానిక మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, గురుస్వాములు మర్కు నగేష్, దారం నాగరాజు, ఉదయ్, కృష్ణమూర్తి, శ్రీనివాస్‌గౌడ్, భరత్‌కుమార్ (బాలు), అర్చకులు కపిల్‌శర్మ, అమిత్‌మిశ్రాతో పాటు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొంటారని గురుస్వామి మల్లారెడ్డి తెలిపారు.

## టిబి వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం కృషి






ర్యాలీని ప్రారంభిస్తున్న మున్సిపల్ కౌన్సిలర్ దేమే యాదగిరి

**రామాయంపేట, డిసెంబరు 27, ప్రభాతవార్త:**
టిబి వ్యాధిని సమూలంగా నిర్మూలించడం కోసం రాష్ట్రప్రభుత్వం తీవ్రంగా కృషిచేస్తుందని స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ దేమే యాదగిరి తెలిపారు. 100రోజుల కార్యాచరణను చేపట్టుటకు రామాయంపేట పట్టణంలోని 6వ వార్డులోని ప్రజలకు శుక్రవారం టెస్టులు నిర్వహించి, శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించే కార్యక్రమాన్ని వార్డ్ కౌన్సిలర్ దేమే యాదగిరి ప్రారంభించడం జరిగింది. టిబి వ్యాధిగ్రస్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం ప్రత్యేకించి వైద్యరంగంపై దృష్టి పెట్టినట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పాటుపడుతుందని యాదగిరి తెలిపారు. కార్యక్రమంలో టిబి వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారికి మందులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్, ఎంపిహెచ్ రాజేంద్రకుమార్, ఆశావర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## మన్మోహన్‌సింగ్‌కు నివాళులు అర్పించిన కాంగ్రెస్‌నేతలు



మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**జహీరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:**
భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతి చెందటంతో శుక్రవారం పట్టణంలోని మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి ఘననివాళులు అర్పించారు. కార్యక్రమంలో సొసైటీచైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, టిపిసిసి ఎస్సిసెల్ వైస్‌చైర్మన్ భీమయ్య, యూత్‌కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శులు కె.జగదీశ్వర్‌రెడ్డి, రవీందర్‌చౌహాన్, సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు మైనోద్దిన్ పటేల్, ప్రియాంక గుండారెడ్డి, నాగిశెట్టి ఖాసింపూర్ రాజు రమేష్, జమీలాలోద్దిన్, సూభాష్‌రెడ్డి, ఇమామ్ పటేల్, సోమప్ప, హన్మంత్‌రెడ్డి, బర్కత్‌అలీ తదితరులు పాల్గొన్నారు.